www.siddipetpower.com




# సిద్దిపేట పవర్

## తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY




సంపుటి: 01 | సంచిక: 228 | హైదరాబాద్ | మంగళవారం | 09-12-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

# పూలమ్మిండు.. పాలమ్మిండు..
# వేల ఎకరాలు కబ్జా పెట్టిండు!

**మల్లారెడ్డి పూలు, పాలు అమ్మి వేల ఎకరాలు కబ్జా చేశారని ఆరోపణ**
**మేడ్చల్‌లో కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శ**
**భూముల క్రమబద్ధీకరణలో అవకతవకలపై సుప్రీంకు వెళ్తానని వెల్లడి**



**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మేడ్చల్‌లో పూలు, పాలు అమ్ముకొని వేల ఎకరాలు కబ్జా చేశారే తప్ప, గతంలో మంత్రిగా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న మల్లారెడ్డి పేదలకు చేసిందేమీ లేదని విమర్శించారు. 'జాగృతి జనంబాట' కార్యక్రమంలో భాగంగా నిన్న ఆమె మేడ్చల్ నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా జవహర్‌నగర్ డంపింగ్‌యార్డును ..మిగతా 2లో

# రోస్టరింగ్ నిబంధనలు పాటించలేదు

**అందుకే ఇండిగో సంక్షోభం తలెత్తింది**
**ఈ సమస్యపై తీవ్రంగా దృష్టి సారించాం**
**డీజీసీఏ నిబంధనలు పాటించాల్సిందే**
**సమస్య పరిష్కారానికి కమిటీ వేశాం**
**పార్లమెంటులో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**



**న్యూఢిల్లీ, (సిద్దిపేట పవర్):**

దేశ అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో గత కొద్ది రోజులుగా ఎదుర్కొంటున్న తీవ్ర సేవా అంతరాయాలకు కారణం ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ కాకుండా, పైలట్లు-క్యాబిన్ క్రూ సిబ్బంది పని గంటలు, రోస్టరింగ్ నిబంధనలను సంస్థ సరిగా అమలు చేయకపోవడమేనని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెంట్‌లో స్పష్టం చేశారు. రాజ్యసభలో ప్రశ్నోత్తర సమయంలో ఇండిగో సంక్షోభంపై విపక్షాలు చర్చ డిమాండ్ చేయడంతో ..మిగతా 2లో

# తెలంగాణ ఆగ్రోస్ భూమిని కాపాడిన హైడ్రా

**కబ్జాలకు ఆస్కారం లేకుండా కంచె నిర్మాణం**
**ప్రహరీలు నిర్మించి షెడ్డులు వేసి ఆక్రమణలు**
**కిరాయిలకు ఇచ్చి రూ. లక్షల్లో వసూలు**






# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్..

## మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యం..!

**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ప్రారంభం.**
**రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం కీలకమన్న గవర్నర్**
**సమ్మిట్‌లో పెట్టుబడులు, ఉపాధి, ఇన్నోవేషన్ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు**
**'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను నిపుణుల సహకారంతో సిద్ధం చేశాం: సీఎం రేవంత్ రెడ్డి**
**తెలంగాణ 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే లక్ష్యం**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా ప్రారంభమైంది. సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం దోహదపడుతోందని గవర్నర్ పేర్కొన్నారు. సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. పెట్టుబడులు, ఉపాధి, ఇన్నోవేషన్ ప్రధాన లక్ష్యంగా 27 అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ భవిష్యత్ విజన్‌ను ..మిగతా 2లో

# వందేమాతరంపై చర్చ ఎందుకు ?

**ఎన్నికల హడావుడిలో దేశ ప్రయోజనాలు మరచారా?**
**వందేమాతరం రాజకీయీకరణపై ప్రియాంక ఆగ్రహం**
**మేము దేశం కోసం పోరాడతామంటున్న ప్రియాంక గాంధీ**
**పార్లమెంట్ సభలో బీజేపీ పై ప్రియాంక ఫైర్**




# బెంగళూరుతో హైదరాబాద్ పోటీ

**ఈ రెండు నగరాలు ప్రపంచంతో పోటీ పడుతున్నాయి**
**భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రణాళికలు**
**దేశ ఐటీ ఎగుమతుల్లో 40 శాతం వాటా బెంగళూరుదే**
**కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్**



**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

అభివృద్ధి, పెట్టుబడులు, ఐటీ రంగంలో బెంగళూరుతో హైదరాబాద్ నగరం సమంగా పోటీ పడుతోందని, ఈ రెండు మహానగరాలు ఇప్పుడు ప్రపంచంతోనే పోటీ పడే స్థాయికి ఎదిగాయని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీ.కె. శివకుమార్ కొనియాడారు. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ సమీపంలో గచ్చిబౌలిలోని ఫ్యూచర్ సిటీలో శనివారం నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'లో ..మిగతా 2లో

# అది నిరూపిస్తే నేను రాజీనామాకి సిద్ధం!

**రెండేళ్ల కాంగ్రెస్ పాలన పూర్తిగా విఫలమైందని హరీశ్ రావు విమర్శ**
**రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డికి రాజీనామా సవాల్**
**ఫార్మా సిటీ, మెట్రో వంటి ప్రాజెక్టులను రద్దు చేశారని ఆరోపణ**
**తాగుబోతుల తెలంగాణ వైపు కాంగ్రెస్ అడుగులు**
**జాబ్ నోటిఫికేషన్ ఇవ్వలేదు కానీ.. మద్యం దుకాణాలకు నోటిఫికేషన్**




**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు మొండి చేయి చూపిందని, పాలన పూర్తిగా ఆగమాగంగా ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. పూర్తిస్థాయి రుణమాఫీ జరిగిందని ..మిగతా 2లో

# హైదరాబాద్ కేవలం రాజధాని కాదు..

## దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

**ఐటి, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలీజలకు కేంద్రం**
**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచేందుకు కలసికట్టుగా కృషి**
**రాష్టాల్ర సహకారంతోనే వికసిత భారత్ కల సాకారం**
**ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ**
**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**




**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్‌గా, ..మిగతా 2లో

# తెలంగాణకు రూ.97 వేల కోట్ల భారీ పెట్టుబడులు

**సింగపూర్ ఏజీఐడీసీతో రూ.70,000 కోట్లు**
**వియత్నాం విన్‌గ్రూప్‌తో రూ.27,000 కోట్ల ఒప్పందాలు**
**మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి**



## రోస్టరింగ్ నిబంధనలు పాటించలేదు

**మొదటిపేజీ తరువాయి**



మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. “ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు ఎదురవ్వడానికి ప్రధాన కారణం. DGCA నిబంధనల ప్రకారం పైలట్లు, క్యాబిన్ క్రూ సిబ్బంది విధి గంటలు, విశ్రాంతి షెడ్యూల్‌ను ఖచ్చితంగా పాటించాలి. కానీ ఇండిగో ఈ రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలు చేయలేదు. ఈ వైఫల్యానికి ఇటీవల అప్‌గ్రేడ్ చేసిన AMSS సాఫ్ట్‌వేర్ ఎటువంటి సంబంధం లేదు” అని మంత్రి అన్నారు.

డిసెంబర్ 1న DGCA అధికారులు ఇండిగో ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, కొత్త రోస్టరింగ్ నిబంధనలపై సంపూర్ణ స్పష్టత ఇచ్చామని, అయినా సంస్థ ఎలాంటి సమస్యలను ఆ సమావేశంలో ప్రస్తావించలేదని మంత్రి తెలిపారు. “ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై మాకు తీవ్ర ఆందోళన ఉంది. ఈ విషయాన్ని మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే ఉన్నతస్థాయి దర్యాప్తుకు ఆదేశించాం” అని ఆయన పేర్కొన్నారు.

**నలుగురు సభ్యుల దర్యాప్తు కమిటీ**

ఇండిగో సేవల్లో గత వారం రోజులుగా జరుగుతున్న అంతరాయాలకు ఖచ్చితమైన కారణాలను గుర్తించేందుకు పౌర విమానయాన శాఖ నలుగురు సభ్యుల ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ జనరల్ శ్రీ సంజయ్ కె బ్రహ్మనే, డెప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ అమిత్ గుప్తా , సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ లోకేష్ రాంపాల్ ఉన్నారు. ఈ కమిటీ బాధ్యులను గుర్తించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు ఇతర ఎయిర్‌లైన్స్‌లో కూడా పునరావృతం కాకుండా సిఫార్సులు చేయనుంది.

**“కొత్త ఎయిర్‌లైన్స్‌కు ఇదే సరైన సమయం”**

ఇండిగో సంక్షోభం నేపథ్యంలో భారతీయ విమానయాన మార్కెట్‌లో పోటీని మరింత పెంచే అవకాశం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. “భారతదేశంలో కొత్త విమానయాన సంస్థలు ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పడేలా ప్రోత్సాహకాలు, చర్చలు జరుపుతాం” అని రామ్మోహన్ నాయుడు ప్రకటించారు.

గత ఏడు-ఎనిమిది రోజులుగా ఇండిగో నుంచి దాదాపు 1,200కు పైగా ఫ్లైట్లు రద్దు కాగా, వందలాది ఫ్లైట్లు గంటల తరబడి ఆలస్యమయ్యాయి. ఈ అంతరాయాలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలోనే కేంద్రం ఈ చర్యలు చేపట్టింది.

## అది నిరూపిస్తే నేను రాజీనామాకే సిద్ధం!

**మొదటిపేజీ తరువాయి**



నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధమని... నిరూపించలేకపోతే రాజీనామాకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా? అని సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.


రెండేళ్ల పాలన అనేది ప్రభుత్వ పనితీరుకు గీటురాయిలాంటిదని, కానీ ఈ ప్రభుత్వం నిస్సారంగా, నిరర్థకంగా మిగిలిపోయిందని హరీశ్ రావు దుయ్యబట్టారు. "ఈ రెండేళ్లలో ఆత్మస్తుతి, పరనింద తప్ప కాంగ్రెస్ చేసిందేమీ లేదు. మా ప్రభుత్వం రాగానే మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు తెచ్చాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా దర్బార్ కూడా ఇప్పుడు అమలు కావడం లేదు. కేసీఆర్ తెచ్చిన మెట్రో రైలు, ఫార్మా సిటీ వంటి కీలక ప్రాజెక్టులను రద్దు చేయడం మినహా వీరేమీ చేయలేదు" అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆదాయం కూడా పూర్తిగా తగ్గిపోయిందని ఆరోపించారు.

రైతుల సమస్యలపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. "మక్కలు కొని 50 రోజులు దాటినా రైతులకు ఇంకా డబ్బులు ఇవ్వలేదు. రైతులకు బేడీలు వేసిన ఈ ప్రభుత్వం రైతు సంక్షోభ ప్రభుత్వం. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా మద్యం దుకాణాలకు నోటిఫికేషన్లు ఇచ్చి రాష్ట్రాన్ని 'తాగుబోతుల తెలంగాణ'గా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు" అని విమర్శించారు. ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు అడిగితే విజిలెన్స్, ఏసీబీ దాడులు చేయిస్తోందని ఆరోపించారు.

గ్లోబల్ సమ్మిట్‌ను "గోబెల్స్ సమ్మిట్" అని ఎద్దేవా చేశారు. "గతంలో దావోస్ వెళ్లి డొల్ల కంపెనీలతో ఒప్పందాలు చేసుకుని రేవంత్ నవ్వులపాలయ్యారు. ఇప్పుడు గ్లోబల్ సమ్మిట్ జరుగుతున్న భూమి, ఫార్మా సిటీ కోసం సేకరించిన 13 వేల ఎకరాల భూమి బీఆర్ఎస్ హయాంలో సమీకరించినదే. అందులో రేవంత్ చెమట చుక్క కూడా లేదు" అని అన్నారు. కేసీఆర్ యువత ఉద్యోగాల కోసం ఆలోచిస్తే, రేవంత్ ఆ భూములను తన అనుయాయులకు పంచిపెడుతున్నారని ఆరోపించారు. రెండో ఏడాది పాలన "పెనంలోంచి పొయ్యిలో పడినట్లు ఉంది" అని, మూడో ఏడాది ఏమవుతుందో చూడాలని వ్యాఖ్యానించారు.

## పూలమ్మిండు.. పాలమ్మిండు.. వేల ఎకరాలు కబ్జా పెట్టిండు!

**మొదటిపేజీ తరువాయి**



పరిశీలించిన కవిత, అనంతరం అంబేద్కర్‌నగర్‌లో బస్తీవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మేడ్చల్‌లో అభివృద్ధి జరిగిందని మల్లారెడ్డి చెబుతున్నా, వాస్తవ పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు. తన పర్యటనలో తాగునీరు, రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి కనీస మౌలిక వసతులు కూడా లేవని గుర్తించానని తెలిపారు. నియోజకవర్గంలో సరైన డిగ్రీ, జూనియర్ కళాశాలలు లేకపోవడంతో యువత ఉన్నత చదువులకు దూరమై గంజాయి వంటి వ్యసనాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జీవో నం.58, 59 కింద భూముల క్రమబద్ధీకరణ పేరుతో పేదల నుంచి డబ్బులు వసూలు చేసి ఏళ్లు గడుస్తున్నా రిజిస్ట్రేషన్లు పూర్తి చేయలేదని కవిత ఆరోపించారు. అదే సమయంలో మాజీ మేయర్, మల్లారెడ్డి కుటుంబ సభ్యుల భూములకు రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్తానని ఆమె స్పష్టం చేశారు. అనంతరం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మాపూర్‌లో రైతులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పాలనలో సమస్యలు రెట్టింపయ్యాయని కూడా ఆమె విమర్శించారు.


# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్..

**మొదటిపేజీ తరువాయి**

స్పష్టంగా వివరించారు. దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాతల దృష్టిని గౌరవించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు. విడిపోయిన తర్వాత ప్రజా పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు.

రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో ‘తెలంగాణ రైజింగ్ 2047 విజన్’ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిందని, ISB, నితి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ GDPలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ



అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. “కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం” అని సందేశం ఇచ్చారు. “తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్” అంటూ రాష్ట్ర ఎదుగుదలను ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ ఆగ్రోస్ భూమిని కాపాడిన హైడ్రా

- **కబ్జాలకు ఆస్కారం లేకుండా కంచె నిర్మాణం**
- **ప్రహరీలు నిర్మించి షెడ్డులు వేసి ఆక్రమణలు**
- **కిరాయిలకు ఇచ్చి రూ. లక్షల్లో వసూలు**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలంలోని మౌలాలి నాచారం విలేజ్‌లోని తెలంగాణ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ భూములను హైడ్రా సోమవారం పరిరక్షించింది. సర్వే నెంబరు 29/1 తో పాటు సర్వే నెంబర్ 30 లలో 23.28 ఎకరాలను తెలంగాణ ఆగ్రోస్ కు రాష్ట్ర ప్రభుత్వం గతంలో కేటాయించింది. అయితే ఈ భూమికు ఆనుకుని ఉన్న దుర్గానగర్, కమలాబాయ్ నగర్, బాబానగర్ కాలనీలవైపు కొంతమేర ఆక్రమణలు జరిగినట్లు హైడ్రా గుర్తించింది. ఇలా ఇప్పటికే 4 ఎకరాలు కబ్జాకు గురైనట్లు నిర్ధారించింది. ఇలా వరుసగా కబ్జాలు జరుగుతున్నాయని, వెంటనే కబ్జాలను తొలగించి ఆగ్రోస్ భూమిని కాపాడాలంటూ తెలంగాణ ఆగ్రోస్ సంస్థ ఛైర్మెన్ కాసుల బాలరాజు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటికే ఇళ్లు కట్టుకుని నివాసం ఉన్న వాటిని మినహాయించారు. వాటి జోలికి వెళ్లకుండా ప్రీకాస్ట్ ఇటుకలతో ప్రహరీ నిర్మించి అందులో వేసిన చిన్న షెడ్డులను తొలగించారు. సేకరించిన చెత్తను సెగ్రిగేషన్ చేసేందుకు వినియోగిస్తున్న షెడ్లను , స్క్రాప్ దుకాణాన్ని ఖాళీ చేయించి వాటిని తొలగించినట్లు హైడ్రా వెల్లడించింది.

**ఇప్పటికే పలు కేసులు**

స్థానికంగా లావణ్య అనే మహిళ తప్పుడు పత్రాలతో రెండు ఎకరాలకు పైగా చిన్న ప్లాట్లుగా చేసి అమ్మేయగా, తెలంగాణ ఆగ్రోస్ వారు ఆమెపై నాచారం పోలీసు స్టేషన్ లో కేసులు పెట్టారు. తెలంగాణ ఆగ్రోస్ లోనే పని చేస్తున్న ఉద్యోగి రాజు అనే వ్యక్తితో కలిసి 1200 గజాల ఆక్రమణకు పాల్పడినట్లు ఆ సంస్థల అధికారులు వెల్లడించారు. అలాగే మహేందర్ అనే వ్యక్తి 2 వేల గజాలకు పైగా ఆక్రమమించి ప్లాట్లుగా విడదీసి, ప్రస్తుతానికి చిన్న షెడ్డులు వేసి వాటిని కిరాయికి ఇచ్చినట్టు ఆగ్రోస్ అధికారులు ఫిర్యాదు చేశారు. వీరందరికీ ఇప్పటికే నోటీసులు ఇచ్చామని చెప్పారు. ఇలా వివిధ కట్టడాలతో ఆక్రమణలకు పాల్పడితే, వాటిని తొలగించి తెలంగాణ ఆగ్రోస్ కు చెందిన భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. మల్లాపూర్ డివిజన్‌లో ఎక్కడా కూడా జనం నివసిస్తున్న వాసాల జోలికి వెళ్లలేదని హైడ్రా స్పష్టం చేసింది.



## తెలంగాణకు రూ.97 వేల కోట్ల భారీ పెట్టుబడులు

- **సింగపూర్ ఏజీఐడీసీతో రూ.70,000 కోట్లు**
- **వియత్నాం విన్‌గ్రూప్‌తో రూ.27,000 కోట్ల ఒప్పందాలు**
- **మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** ఆసియా దేశాలతో ఆర్థిక భాగస్వామ్యంపై నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ భారీ విజయం సాధించింది. సింగపూర్‌కు చెందిన ప్రముఖ మౌలిక సదుపాయాల సంస్థ ఏజీఐడీసీ (AGIDC) రాష్ట్రంలో రూ.70,000 కోట్లతో ఏఐ ఆధారిత అత్యాధునిక డేటా సెంటర్లు ఏర్పాటు చేయనుండగా, వియత్నాం దిగ్గజం విన్‌గ్రూప్ రూ.27,000 కోట్లతో సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ), ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్స్, ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లను నిర్మించనుంది. మొత్తం రూ.97 వేల కోట్లకు చెందిన ఈ రెండు మెగాఒప్పందాలను పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం బహిర్గతం చేశారు. సింగపూర్‌లో జరిగిన ‘ఆస్టెనబుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్’లో సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం దేశాలకు చెందిన ప్రతినిధులతో తెలంగాణ ప్రభుత్వం లోతైన చర్చలు జరిపింది. ఈ సమావేశంలోనే రెండు కీలక ఒప్పందాలు కుదిరాయి.

**రూ.70,000 కోట్ల ఏఐ డేటా సెంటర్లు**

సింగపూర్ ప్రభుత్వ యాజమాన్యంలోని ఏజీఐడీసీ (Asia Green Infrastructure Development Corporation) తెలంగాణలో అతి పెద్ద స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ఆధారిత గ్రీన్ డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది ఉద్యోగాలు, అత్యాధునిక టెక్నాలజీ బదిలీ జరుగుతుందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

**విన్‌గ్రూప్ – రూ.27,000 కోట్ల గ్రీన్ ఎనర్జీ & ఈవీ ప్రాజెక్టులు**

ప్రపంచంలోనే అతివేగంగా అభివృద్ధి చెందుతున్న వియత్నాం దిగ్గజ సమూహం విన్‌గ్రూప్ (VinGroup) తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టనుంది. ఈ మొత్తంలో భాగంగా పెద్ద ఎత్తున సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్లు, ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్స్ (బ్యాటరీ స్టోరేజీ), ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లు,ఏర్పాటు కానున్నాయి. “విన్‌గ్రూప్ రాష్ట్రంలో పూర్తిస్థాయి గ్రీన్ ఎనర్జీ ఎకోసిస్టమ్‌ను నిర్మించనుంది” అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

టెక్నాలజీ & స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి ఈ రెండు సంస్థలతో జరిగిన చర్చల్లో టెక్నాలజీ బదిలీ, స్కిల్ డెవలప్‌మెంట్, యుద్యోగ అవకాశాల సృష్టి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని మంత్రులు వివరించారు. “మేం కేవలం పెట్టుబడులు మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే టెక్నాలజీ, నైపుణ్యాలను తీసుకొస్తున్నాం” అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

**సీఎం రేవంత్‌రెడ్డి చేతులు మీదుగా ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ కారు ఆవిష్కరణ**

ఇదే సందర్భంగా హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో మరో కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్వయంగా ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ తయారు చేసిన అత్యాధునిక ఎలక్ట్రిక్ ప్యాసింజర్ కారును ఆవిష్కరించారు. ఆయన కొద్ది దూరం ఈ కారును నడిపి పరీక్షించారు. ఈ కారు పూర్తిగా తెలంగాణలోని ఫ్యూచర్ సిటీలోనే అభివృద్ధి చేయబడిన మొదటి ఎలక్ట్రిక్ వాహనమని అధికారులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గత ఏడాది కాలంలోనే రూ.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించిన నేపథ్యంలో ఈ రెండు ఆసియా దిగ్గజాల ఒప్పందాలు మరింత ఊపునిస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## హైదరాబాద్ కేవలం రాజధాని కాదు..

**మొదటిపేజీ తరువాయి**

ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్‌కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో ముమ్మందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్‌ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013`14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. రైల్వే క్యాపిటల్ పెట్టుబడులు, మెట్రో నెట్ వర్క్ భారీగా పెరిగాయి. గత పదేళ్లలో దేశంలో 25



కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ కు మధ్య వారధిగా, పెద్దన్న పాత్ర పోషిస్తోందని వివరించారు. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పన్నుల, గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపంలో రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులను అందించింది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు కేటాయించి, కారిడార్లు, రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారులు, ఎకనామిక్ కారిడార్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. రైల్వే కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు, ఎలక్ట్రిఫికేషన్, సిగ్నలింగ్ వంటి పనుల కోసం రూ.32 వేల కోట్లు కేటాయించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలో రూ.2,500 కోట్లతో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తొలి దశ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. రామగుండంలో రూ.11 వేల కోట్లతో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల కొత్త థర్మల్ పవర్ ఎలాంటు నిర్మించాం. మరో 2400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఎలాంట్లు నిర్మించేందుకు ఎన్టీపీసీ సిద్ధంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు.

వరంగల్ లో పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్కు ద్వారా లక్ష మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. రూ.2300 కోట్లతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ను అభివృద్ధి చేస్తున్నాం. ఎయిమ్స్ బీబీ నగర్, ఐఐటీ హైదరాబాద్, డీఆర్ డీవో, హెచ్ఏఎల్, బీడీఎల్, మిదాని వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. ఇవన్నీ కూడా తెలంగాణను దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుతం దేశంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఉంది. త్వరలోనే మూడో స్థానానికి ఎగబాకుతుందనడంలో సందేహం లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. ఈ సదస్సు ద్వారా తెలంగాణకు ముఖ్యంగా హైదరాబాద్‌కు మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# బెంగళూరుతో హైదరాబాద్ పోటీ

**మొదటిపేజీ తరువాయి**



ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

"బెంగళూరుతో హైదరాబాద్ పోటీ పడుతోందని నేను చాలా సంతోషిస్తున్నాను. ఈ పోటీ ఆరోగ్యకరమైనది, దేశానికి మేలు చేసేది. ఈ రెండు నగరాలూ ఇప్పుడు సిలికాన్ వ్యాలీ, షాంఘై, సింగపూర్ వంటి ప్రపంచ నగరాలతో పోటీ పడుతున్నాయి" అని డీకే శివకుమార్ అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, తర్వాతి తరానికి ఏం కావాలో ముందుగానే ఆలోచించి ప్లాన్ చేసిందని ఆయన ప్రశంసించారు. "దక్షిణ భారతదేశం అభివృద్ధికి కర్ణాటక పూర్తి స్థాయిలో సహకరిస్తుంది. తెలంగాణతో కలిసి ముందుకు సాగడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని ఆయన హామీ ఇచ్చారు.

భారత ఐటీ రంగంలో బెంగళూరు, హైదరాబాద్ పాత్రను గుర్తు చేస్తూ డీకే శివకుమార్ ఆసక్తికర గణాంకాలు పేర్కొన్నారు. "దేశ ఐటీ ఎగుమతుల్లో బెంగళూరు ఒక్కటే 40 శాతం వాటా కలిగి ఉంది. చిన్న రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ కూడా గణనీయమైన వాటాన్ని సాధించింది. అమెరికాలోని కాలిఫోర్నియా వంటి ప్రాంతాల్లో 13 లక్షల మంది భారతీయ ఇంజినీర్లు పని చేస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది బెంగళూరు, హైదరాబాద్ నుంచి వెళ్లిన వారే" అని ఆయన తెలిపారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ & ఇండస్ట్రీస్ మంత్రి శ్రీధర్ బాబు, ఇతర ఉన్నతాధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారు. రెండు రాష్ట్రాల మధ్య సాంకేతికత, పరిశ్రమల రంగంలో సహకారం పెరుగుతుందన్న ఆశలు ఈ సమ్మిట్ ద్వారా మరింత బలపడ్డాయి.

# వందేమాతరంపై చర్చ ఎందుకు ?

- **ఎన్నికల హడావుడిలో దేశ ప్రయోజనాలు మరచారా?**
- **వందేమాతరం రాజకీయీకరణ పై ప్రియాంక ఆగ్రహం**
- **మేము దేశం కోసం పోరాడతామంటున్న ప్రియాంక గాంధీ**
- **పార్లమెంట్ సభలో బీజేపీ**



**న్యూఢిల్లీ, (సిద్దిపేట పవర్):**

లోక్‌సభలో వందేమాతరం గేయం పై జరిగిన చర్చ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. దేశ ప్రయోజనాల కంటే ఎన్నికల లాభానికే బీజేపీ ప్రాధాన్యం ఇస్తోందని ఆమె ఆరోపించారు. సభలో వరుసగా జరుగుతున్న అంతరాయాలు, గందరగోళం పాలకపక్షం ఎన్నికల వ్యూహాల్లో భాగమని ప్రియాంక మండిపడ్డారు. మీరు ఇక్కడ ఎన్నికల కోసం కూర్చున్నారు... కానీ మేము దేశ ప్రయోజనాల కోసం పోరాడేందుకు వచ్చాం. ఎన్నికల్లో మేము ఓడినా, మా స్వరం పార్లమెంట్‌లో మౌనమవదు. ప్రజల కోసం, దేశ విలువల కోసం ఇక్కడే నిలుస్తాం, పోరాడుతూనే ఉంటాం అని ఆమె స్పష్టం చేశారు.

2025 శీతాకాల సమావేశాల్లో వందేమాతరం గేయాన్ని చర్చ విషయంగా తీసుకురావడంలో అసలు అవసరం ఏమిటని ప్రశ్నించిన ప్రియాంక, ఈ చర్చ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల నుండి దృష్టి మళ్లించే ప్రయత్నమేనని ఆరోపించారు. వందేమాతరాన్ని రాజకీయ స్వార్థాలకు వాడటం సముచితం కాదని ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా పశ్చిమ బెంగాల్ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలోనే ఈ అంశాన్ని లేవనెత్తారని ఆమె ఆరోపించారు. ఎన్నికల వాతావరణాన్ని రెచ్చగొట్టేందుకు ప్రభుత్వం ఈ చర్చను ముందుకు తెస్తోందని ప్రియాంక విమర్శించారు. వందేమాతరం గేయం ధైర్యం, త్యాగం, జాతీయ అంకిత భావానికి ప్రతీక అని గుర్తుచేస్తూ ఈ గేయం మన అంతరాత్మలో మిళితమై ఉంది. ఇది మన స్వాభిమానానికి, మన జాతీయతకు ప్రతిబింబం అని ప్రియాంక అన్నారు.

## ప్రతీ మనిషిని కలుస్తూ..
# ప్రతీ మనసును గెలుస్తూ..!

- **కాష గుడిసెలు గ్రామ సర్పంచ్ అభ్యర్థి షేక్ ఆసియా బేగం అఖిల్**

**చేర్యాల, డిసెంబర్ 8 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం కాశగుడిసేలు గ్రామ సర్పంచ్ అభ్యర్థి షేక్ ఆసియా అఖిల్ ప్రచారంలో ప్రతీ ఒక్కరి మనసును గెలుచుకుంటున్నారు..గ్రామంలో ఉన్న ప్రతీ మనిషిని కలుస్తూ, వారు చెప్పే సమస్యలు ఓపికగా వింటూ వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు..ముసలి వారు అయిన అందరి ఆశీస్సులు తీసుకుంటూ, అభివృద్ధి లో వారు కూడా భాగం కావాలని తెలుపుతూ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు ఆసియా అఖిల్.. అదే విధంగా వారి గ్రామాన్ని మునుపెన్నడు లేని విధంగా అభివృద్ధి చేస్తామని, దానికి గ్రామ ప్రజలు అందరూ తమ ను మెజారిటీ తో గెలిపియాలి అని గ్రామ ప్రజలను ఆసియా అఖిల్ విజ్ఞప్తి చేశారు..







# రెండేళ్ల ప్రజా పాలన సక్సెస్ పై సికింద్రాబాద్ లో సంబరాలు

**సికింద్రాబాద్, డిసెంబర్ 08 (సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని, మూడో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫలమండిలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలను కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ ఇంచార్జ్ అదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ బోనాలు, పోతరాజులు, కోలాటం, సాంస్కృతిక నృత్యాలు వంటి పలు కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. మొదట చిలకలగూడ నుండి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి, హామీల అమలులో అనేక కీలక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ లక్ష్యం ప్రజల అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన. రైతుల కోసం ₹15,000 రైతు భరోసా, పంట బీమా, ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక బలం, ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు, భర్తీ ప్రక్రియ వేగవంతం చేయడం, అన్ని రకాల పెన్షన్ల మొత్తాన్ని పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇంటి పట్టాలు పంపిణీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని వేగవంతం చేయడం జరిగింది అని అదం సంతోష్ తెలిపారు. రానున్న మూడేళ్లలో మరిన్ని ప్రజా ప్రయోజన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి, 2047 విజన్‌ను లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగనున్నట్లు తెలిపారు.




ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ PCC అధ్యక్షుడు వి. హనుమంతరావు, కల్వా సుజాత, జిల్లా అధ్యక్షుడు దీపక జాన్, NSUI మాజీ ఉపా అధ్యక్షుడు సృజన కుమార్, అనిల్, అమరనాథ్, జలంధర్ రెడ్డి,సందీప్ రాజ్, శిల్పాచారి, కొండల వెంకటేశ్వర రావు, షకీల్, వహీద్, గంట రాజు సాగర్, కిషోర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# బియ్యంతో ఓటు వేసే చిత్రాన్ని చిత్రించి ఆవిష్కరించి

- **ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు**
- **భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 8 ప్రతినిధి**

రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ బియ్యంతో ఓటు వేసే చిత్రాన్ని చిత్రించి సోమవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తి రత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నోటుకు అమ్ముడు పోవద్దని అంగట్లో బర్రెలు గొర్రెలం కావద్దని, మనం మనుషులం అని మరవోద్దని, మన ఒక్క ఓటుతో కొందరి తలరాతను మార్చవచ్చున్నారు. ఓటు మన పౌరసత్వం అన్నారు. భారత పౌరులం అందరం. ఓటు అనే వజ్ర ఆయుధాన్ని వినియోగించుకొని రాజకీయ నాయకులను ప్రశ్నించే హక్కును పొందాలన్నారు.






# మానవత్వం చాటుకున్న కత్తి కార్తీక గౌడ్

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 8 ప్రతినిధి**

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట సంవత్సరాలుగా అద్దెకు తీసుకున్న చిన్న ప్లాస్టిక్ & జనరల్ దుకాణం ఆధారంగా జీవనం సాగిస్తున్న వృద్ధ దంపతులు గుడ్ల వెంకన్న, నరసవ్వలపై ఇటీవల పడిన ఆపత్బాంధవం అందరినీ కలచివేసింది. అకస్మాత్తుగా జరిగిన అగ్నిప్రమాదంలో వారి చిన్న దుకాణం పూర్తిగా బూడిదైపోయి, జీవితాధారం ఒక్కసారిగా కూలిన పరిస్థితి నెలకొంది. కన్నీళ్లు మిన్నంటిన ఆ వృద్ధ దంపతులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ వారి వేదనను ఆలకించి, ఆదరభరితమైన మాటలతో ధైర్యం చెప్పి, మానవత్వాన్ని చాటుకుంటూ 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అక్రమం జరిగిన క్షణం నుండి నేలవాలిపోయిన వృద్ధులకు ఈ సహాయం కొంత ఆశాకిరణంగా మారింది.ఇటువంటి ప్రమాదాలు తరచూ చిన్న వ్యాపారస్తుల జీవితాలను చీల్చుకుపోతున్న నేపథ్యంలో, కత్తి కార్తీక గౌడ్ ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని, పునరుద్ధరణ చర్యలను తీసుకోవాలని కోరారు. జీవనం సాగిస్తున్న చిన్న వ్యాపారుల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకం ప్రవేశపెట్టాలని, అగ్ని ప్రమాదాల సమయంలో కనీస భద్రతా పరికరాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, విద్యుత్ కనెక్షన్ల తనిఖీ వంటి ప్రాథమిక జాగ్రత్తలు తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. చిన్న దుకాణాలు మాత్రమే కాదు——అవి వేలాది కుటుంబాల జీవనాధారం. అలాంటి జీవితాలు ఒక నిమిషంలో కూలిపోకుండా ఉండడానికి ప్రభుత్వం ముందడుగు వేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కత్తి కార్తీక గౌడ్ కోరారు.





# మా ఇంటి మహాలక్ష్మి కార్తీక అక్క శ్రీమంతం కానుక...

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 8 ప్రతినిధి**

(నియోజవర్గంలో 8 నెలలు దాటిన గర్భిణీ స్త్రీలకు టీమ్ కార్తిక ఫౌండేషన్ ద్వారా న్యూట్రిషన్ కిట్లు పంపిణీ) కార్యక్రమంలో భాగంగా టీమ్ కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ . దుబ్బాక మున్సిపాలిటి 17వ వార్డు కి చెందిన పెంటం మాధురి గర్భిణి స్త్రీకి చీర సార్లతో న్యూట్రిషన్ కిట్ అందజేయడం జరిగింది.గర్భిణీ స్త్రీలకు ఈ న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యంగా ఉండాలని అలాగే తల్లికి ప్రసవ సమయంలో బలంగా ఉండాలని తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉండాలని పండింటి బిడ్డ క్షేమంగా ప్రసవించాలని ఈ కార్యక్రమం ఒక గట్టి సంకల్పంతో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ కల్పన ఎల్లం,కామోజీ అనురాధ,పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.





# బండి నర్సా గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 8 ప్రతినిధి**

అక్బర్ పేట భూంపల్లి మండలం పోతారెడ్డి పేట గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గీతా పారిశ్రమక సంఘం మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుస్వర్గీయబండినర్సాగౌడ్ సతీమణిబండి భాగ్యలక్ష్మి కుటుంబాన్నిపరామర్శించినదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి . అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,బండి నర్సా గౌడ్ కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలను స్మరించుకున్నారు ఈకార్యక్రమంలోకాంగ్రెస్‌పార్టీనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..!

- **9వ వార్డ్ మెంబర్ అభ్యర్థిగా మిద్దె నర్సింలు (జాన్)**


**దుబ్బాక దుందుభి న్యూస్ డిసెంబర్ 8 ప్రతినిధి**

దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామంలో 9వ వార్డు అభ్యర్థిగా మిద్దె నర్సింలు (జాన్) బరిలో నిలుస్తున్నాడు ..ఈ సందర్భంగా మిద్దె నర్సింలు (జాన్) మాట్లాడుతూ వార్డు లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తాను అని తెలిపారు..మేజర్ గ్రామ పంచాయతీ అయిన గంభీర్ పూర్ గ్రామంలోని 9 వార్డు లో తనను గెలిపించాలని వార్డు సభ్యులకు మిద్దె నర్సింలు జాన్ విజ్ఞప్తి చేశారు.. మీ అమూల్య అమూల్యమైన ఓటు స్టూల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు



# కాంగ్రెస్ పార్టీకి చెందిన నూతన సర్పంచులను ఘనంగా సన్మానించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 8 ప్రతినిధి**



దుబ్బాక మండలం పోతారం గ్రామానికి చెందిన సల్కం మల్లేశం - రేణుక యాదవ్ దంపతులు మరియు వెంకటగిరి తండాకు చెందిన బానోతు రంజా ని నూతన సర్పంచులుగా ఎన్నికైన నేపథ్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మన ప్రియతమ నాయకులు, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ప్రజా ప్రతినిధులు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షులు నర్మెట ఏసు రెడ్డి, రేకులకుంట మల్లన్న స్వామి డైరెక్టర్ బాస మధు, తాజా మాజీ సర్పంచ్ గడిల జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త మైపాల్ రెడ్డి, భూపతి రెడ్డి, మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జింక కనకయ్య, మిద్దె ప్రసాద్, కిష్టమ్మ గారి శ్రీనివాస్ రెడ్డి, బురాని శ్రీకాంత్, చంద్రశేఖర్, కనకరాజు, రామస్వామి ఆరేపల్లి శ్రీనివాస్, ఐరేని సాయి తేజ గౌడ్, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...



# దుబ్బాక మున్సిపాలిటీ ధర్మాజీపేట్ పరిధిలో పరామర్శలకు హాజరైన కత్తి కార్తీక గౌడ్

- **దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ డిసెంబర్ 8 ప్రతినిధి**



దుబ్బాక మున్సిపాలిటీ 9 వ వార్డు పరిధిలో పలువురు కుటుంబాలు ఇటీవల ఎదుర్కొన్న విషాద ఘటనలను తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ ఆ కుటుంబాలను స్వయంగా పరామర్శించారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంటపోతు స్వామి తల్లి సాయవ్వ (70) సహజ మరణం చెందగా, పార్టీ సీనియర్ కార్యకర్త జనగామ దుబ్బరాజ్యం ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. అదే వార్డులో ఏరువా బాలయ్య (65),7 వ వార్డుకు చెందిన ఆడేపు నర్సింలు (43) అనారోగ్యంతో కన్నుమూయడం స్థానికులను దిగ్భ్రాంతికి గురి చేసింది.ఈ వరుస విషాదాల నేపథ్యంలో బాధిత కుటుంబాలతో మాట్లాడి, వారి దుఃఖాన్ని పంచుకొన్న కత్తి కార్తీక గౌడ్ పలువురు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ,ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బత్తుల స్వామి, లోకం మల్లేశం, ఆశా బిక్షపతి, బత్తుల రాజు, కాజీపురం దుబ్బరాజ్యం, గురుకాని మల్లేశం, స్వామి, శ్రీకాంత్, పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.





# మార్కెట్ కమిటీ చైర్మన్‌లకు విశేష సత్కారం నాయకుల ఐక్యతకు నిదర్శనం..

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 8 ప్రతినిధి**



దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఐక్యత, శక్తి, నాయకత్వం మరింత బలపడుతున్నట్లు దర్శనమిచ్చే ఘన కార్యక్రమం జరిగింది. దుబ్బాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బురాని శ్రీకాంత్ (కరాటే మాస్టర్) ప్రత్యేకంగా ముందడుగు వేసి, మార్కెట్ కమిటీ చైర్మన్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. పార్టీ కార్యకర్తలకు ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) ను బురాని శ్రీకాంత్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సత్కారం సందర్భంగా ప్రాంతీయ నేతలు, కార్యకర్తలు భారీగా హాజరై సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ దుబ్బాకలో తిరిగి బలపడుతున్న సంకేతాలుగా ఈ కార్యక్రమం నిలిచింది అని శ్రీకాంత్ తెలిపారు. ఈకార్యక్రమంలో దుబ్బాక పట్టణ అధ్యక్షులు నర్మేట ఏసు రెడ్డి, బాస మధు మాజీ సర్పంచ్ గడీల జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి, ఐరేని సాయి తేజ గౌడ్, సోలిపేట ప్రసాద్ రెడ్డి, మిద్దె ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..

# బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాసా పుష్పాకిష్టయ్యను తో గెలిపించాలి

- **బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి**





సిద్ది పేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డిలో ఇంటింటా ప్రచారంలో భాగంగా బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాసా పుష్ప కిష్టయ్యను గెలిపించుకోవాలని టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ ఏకతాటిపై వచ్చి గెలిపించుకోవాలని కోరారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు గ్రామానికి తీసుకొచ్చామని గత 30 సంవత్సరాల నుంచి కాశ కిష్టయ్య ఎలాంటి పదవులు గాని పైసలు గాని ఆశించకుండా నిస్వార్థంగా గ్రామంలో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాస పుష్ప కిష్టయ్యను గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధి కి తోడ్పడాలని గ్రామ ప్రజలను ఈ సందర్భంగా తోట కమలాకర్ రెడ్డి కోరారు

# ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి అభ్యర్థి కానుగంటి స్వప్న శ్రీనివాస్

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి డిసెంబర్ 7**



సిద్ది పేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డిలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి స్వప్న శ్రీనివాస్ జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు గ్రామంలో వాడ వాడ ఇంటింటా ప్రచారం కొనసాగించారు ఈ సందర్భంగా కానుగంటి స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఒకసారి అవకాశం ఇస్తే మిరుదొడ్డి బిడ్డగా ఆశీర్వాదం తోటి ఒక్కసారి కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని . మన గ్రామం అభివృద్ధి దిశవైపు తీసుకెళ్తానని మనస్ఫూర్తిగా మీకు హామీ హామీ ఇస్తున్నాను ఎంపీ రఘునందన్ రావు నాయకత్వంలో మిరుదొడ్డిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేపట్టామని ఎంపీ రఘునందన్ రావు అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తాన ని కానుగంటి స్వప్న శ్రీనివాస్ తెలిపారు.





# పెండ్లి నిరాకరణపై రెచ్చిపోయిన బావ

- **గొంతులో కత్తి దించి, యువతిని దారుణంగా చంపిన మానవ మృగం**
- **రక్తపు మడుగులో కుప్పకూలి ప్రాణాలు విడిచిన పవిత్ర**
- **వారాసిగూడ పీఎస్ పరిధిలో పట్టపగలు అమానవీయ ఘటన**

**సికింద్రాబాద్, డిసెంబర్ 08 (సిద్దిపేట పవర్ ):**







పెండ్లికి నిరాకరించిందనే కోపంతో వరసకు బావ అయ్యే ఓ మానవ మృగం 18ఏండ్ల యువతిని పట్టపగలు ఆమె ఇంట్లోనే గొంతులో కత్తి దించి, అతి దారుణంగా హత్య చేశాడు. వారాసిగూడ పోలీసులు తెలిపిన వివరాలు... ఏపీ రాష్టంలోని శ్రీకాకుళం జిల్లా కు చెందిన కాంతారావు, లక్ష్మీ దంపతులు తమ ఇద్దరు కూతుళ్ళను తీసుకొని జీవనోపాధికై గత పదేండ్ల క్రితం సిటీకి వచ్చారు. వారాసిగూడ పీఎస్ పరిధిలోని బాపుజీనగర్ లోని హన్మాన్ ఆలయం పక్కనున్న బిల్డింగ్ లో అద్దెకు ఉంటున్నారు. కాంతారావు బిల్డింగ్ పనులు చేసే మేస్త్రీగా, భార్య లక్ష్మీ కూలీ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద కూతురు పవిత్ర(18) ఇంటర్‌పూర్తి చేసి, ప్రస్తుతం కంప్యూటర్ శిక్షణ తీసుకుంటుంది. కాంతారావు కు బంధువు అయిన జవహార్ నగర్ లో నివాసం ఉంటున్న శ్రీకాకుళం వాసి ఉమాశంకర్ (27) కు తన కూతురు ను ఇచ్చి వివాహం చేయాలనుకున్నారు. అయితే టైల్స్ పనిచేసే ఉమాశంకర్ ఇటీవల మద్యానికి బానిసై సక్రమంగా పనికి వెళ్ళుతుండకపోవడంతో పవిత్రకు చేయాలనుకున్న పెండ్లిని దాదాపుగా క్యాన్సల్ చేసుకున్నారు. ఇదే విషయమై ఉమాశంకర్ కొంతకాలంగా వీరితో గొడవపడుతున్నాడు. ఇటీవల విజయవాడ వెళ్ళి కనకదుర్గమ్మ వారిని దర్శనం చేసుకున్న కాంతారావు కుటుంబసభ్యులు సోమవారం తిరిగి ఉదయం సిటీలోని తమ ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఉమాశంకర్ సోమవారం మధ్యాహ్నం కాంతారావు ఇంటికి చేరుకున్నాడు. తనకు చెప్పకుండా విజయవాడ ఎలా వెళ్తారని కుటుంబసభ్యులతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో పెండ్లికి నిరాకరించందనే కోపంతో అప్పటికే రగులుతున్న ఉమాశంకర్ తన వెంట తెచ్చుకున్న కత్తితో కుటుంబసభ్యులు చూస్తుండగానే పవిత్ర మెడపై కత్తి దించి బలంగా పొడిచాడు. దాంతో కుప్పకూలిన పవిత్ర గొంతు నుంచి రక్తం ఉబికివచ్చి, గది అంతా రక్తపు మడుగు అయింది. దించిన కత్తిని వారాసిగూడ పోలీసులకు సమాచారం ఇవ్వగా, చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి, ఎస్ఐ సుధాకర్ లు పోలీసు సిబ్బంది, క్లూస్ టీమ్ తో ఘటన స్థలానికి చేరుకొని ఆధారాలను, వివరాలను సేకరించారు. అక్కడున్న సీసీ టీవీల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. పవిత్ర చెల్లెలు రేవతి అయ్యో అక్కా...అంటూ గుండెలు బాదుకుంటూ.. రోధించడం అక్కడున్న అందరిని కలిచివేసింది. వారాసిగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పరారీ అయిన నిందితుడు ఉమాశంకర్ జాడ కోసం పోలీసులు ప్రత్యేక బృందాలు గా ఏర్పడి, గాలిస్తున్నట్లు తెలిపారు.

# గ్రామ అభివృద్దే నా లక్ష్యం

- **బస్వాపూర్ గ్రామ ప్రజల ఆశీస్సులులో సర్పంచ్ అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్న ఆలేటి కవిత లోలాకర్ రెడ్డి**
- **ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి**

సిద్ది పేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి :జగదేవపూర్ మండలం బస్వాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆలేటి కవిత లోలాకార్ రెడ్డి గ్రామ అభివృద్దే నా లక్ష్యం అన్నారు. ఇంటింటి ప్రచారం లో భాగంగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బస్వాపూర్ గ్రామ ప్రజల ఆశీస్సులు సర్పంచ్ అభ్యర్థి మీ ముందుకు వస్తున్న ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామంలో ప్రతి సమస్య నా సమస్య గా భావించి మీ ముందుకు వస్తున్న గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సామల బాల్ రాజు మాసపాక ప్రశాంత్ బరిగె దస్తగిరి కొంత యాదగిరి తీపిరెడ్డి కావేరి పోషి రెడ్డి బస్వారాజు లక్ష్మి నర్సమ్మ ఆలేటి ఇదిరెడ్డి ఆలేటి బంగారు రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి...





- **మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి...**

**మెదక్ (సిద్ధిపేట పవర్) ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ మాయమాటలకు ప్రజలు మరోసారి మోసపోవద్దని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్,వార్డ్ స్థానానికి బరిలో ఉన్న అభ్యర్థుల కోడపాక సర్పంచ్ అభ్యర్థి గౌరీగారి. పంకజ కాశీనాథ్, శేరి పల్లి సర్పంచ్ అభ్యర్థి లావణ్య నర్సింలు, బాచారం సర్పంచ్ అభ్యర్థి సొంగ. పవిత్ర దుర్గయ్య తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... పల్లెల ప్రగతి కోసం నిస్వార్థంగా పనిచేసేదెవరో ఆలోచించి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థలకు జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పి బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పంచాయతీ ఎన్నికలున్నాయని గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారూ, కానీ, పట్టణాల్లో ఎన్నికలు లేవని మహిళలు ఇవ్వలేదన్నారు. ఓట్ల కోసమే చీరలను అందించిన విషయాన్ని మహిళలు గ్రహించాలని కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలను ఆదర్శంగా నిలిపారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం రెండేళ్లలో గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల క్రితం మోసపూరితమైన వాగ్దానాలు చేసి ప్రజల ఓట్లను దండుకొని ఆ తర్వాత మొండి చేయి చూపిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చకుండా ప్రజలను వంచిందని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఈ సర్పంచ్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి చెప్పాలని కోరారు. సూచించారు బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన సర్పంచ్ అభ్యర్థులకు ఓటేసి బారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో కోడపాక మాజీ సర్పంచ్ లు సంగప్ప ,వెంకట్ రాములు మాజీ ఎంపీటీసీ చారి,నాయకులు దుర్గయ్య దత్తు,శ్రీనివాస్ గౌడ్ , బాలయ్య, దావిడ్,చాన్ బాషా, సాయి వర్ధన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు...

# ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా

- **గొల్లపల్లి బీ ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి యం డీ.నిజమొద్దీన్**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ ప్రతినిధి :**



జగదేవపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా బంతి గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపిచాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్ల పాలన లో చేసి సంక్షేమ రైతు బంధు రైతు రుమాఫీ ప్రభుత్వం హాస్పిటల్ లో కేసీఆర్ కిట్ అనేక సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లో ఆదరణ పొంది ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా బంతి గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపోయించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అంజి రెడ్డి మాజీ సర్పంచ్ మహేందర్ గౌడ్ సురేందర్ రెడ్డి సందీప్ రెడ్డీ జాల ప్రవీణ్ సి హెచ్ వెంకట్ భాను గౌడ్ జే శ్రీనివాస్ గౌడ్ రహీమ్ షాదుల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్దే నా లక్ష్యం

- **ఇంటింటి ప్రచారంలో దూకుపోతున్న ఉప్పరి సత్యనారాయణ**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ ప్రతినిధి :**



జగదేవపూర్ మండలం గొల్లపల్లి గ్రామ స్వతంత్ర అభ్యర్థి ఉప్పరి సత్యనారాయణ, బాలకిషన్ ఇంటింటి ప్రచారం లో దూసుకుపోతున్నారనీ పేర్కొన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం ముందుకు దూసుకుపోతున్నారని గ్రామంలో ప్రతి సమస్య పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. పేద ప్రజలకు నా అక్క చెల్లెమ్మాలకు అన్నా తమ్ముళ్లకు కుటుంబం లో పెద్ద కొడుగుకుగా మీ ముందుకు వస్తున్నాని మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తూ గెలిపోంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉప్పరి బాలకిషన్ సి హెచ్ వెంకటేశం సుధాకర్ నరేష్ అనిల్ కిరణ్ భాస్కర్ నర్సిములు శివరములు ఉప్పరి బాల్ చంద్రం కృష్ణ మల్లేశం యం మల్లేశగం తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ద్వారక వెంచర్ ఫ్యామిలీ ఫెస్టివల్ 2025

- **ద్వారక వెంచర్ సభ్యుల ఆత్మీయ సమావేశం**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి డిసెంబర్ :08**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ద్వారక వెంచర్ లో ఆదివారం ద్వారక వెంచర్ లోని కుటుంబ సభ్యులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల క్రితం ఒక్క ఇల్లు తో ప్రారంభమై నేడు దాదాపు 30 ఇల్లు నిర్మాణంలో అలాగే ఒక అపార్ట్మెంట్ నిర్మించి దాదాపు 200 కుటుంబాలకు పైగా కలిసి మెలిసి జీవిస్తున్న ద్వారక వెంచర్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వారకా వెంచర్ ఫ్యామిలీ ఫెస్టివల్ 2025 కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా మెలగాలని, ఈ వెంచర్ లో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులు, పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఎలాంటి మనస్పర్థలు లేకుండా, వసుధైక కుటుంబం లాగా జీవిస్తూ, పట్టణానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, ద్వారకా వెంచర్ లోని కుటుంబ సభ్యులు ఒక క్రమశిక్షణ తో జీవితాలను కొనసాగిస్తున్నారని ప్రతి ఒక్కరూ స్నేహభావం సేవాభావం అంకితభావంతో మెలగాలని ప్రతి సంవత్సరం ఇలాంటి వేడుకలు నిర్వహించుకోవాలని ఇలాంటి వేడుకలతో స్నేహభావం మరింత పెంపొందుతుందని అన్నారు, ఇంత చక్కని కార్యక్రమాన్ని అన్ని విధాలుగా రూపొందించిన ద్వారక వెంచర్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు వారి బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు అనంతరం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ గజ్వేల్ లోని ఎన్సిఆర్ ద్వారకా వెంచర్లో జరిగిన ఏడవ వార్షికోత్సవ కార్యక్రమంలో గత 15 రోజుల నుండి ఏర్పాటుచేసిన క్రికెట్ కబడ్డీ మహిళలకు మరియు చిన్నారుల కు ఆట పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి అభినందనలు తెలిపి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ యువ నాయకుడు ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు ఆరిఫ్,ద్వారక వెంచర్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి,ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, కోశాధికారి కనకయ్య, సంయుక్త కార్యదర్శి దత్తు, గౌరవ సలహాదారి ఎండి షాబుద్దీన్,మల్లేశం,కనకరాజు, శంకర్, నవీన్ కుమార్, బాలన్ రావు,గుడాల సందీప్,కుమార్, ద్వారక వెంచర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం...

- **డబ్బు, మద్యానికి ఆశపడి పల్లెలు ఆగం చేసుకోవద్దు...**
- **అభివృద్ధి సంక్షేమానికే పట్టం కట్టండి...**
- **మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది....**
- **అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలి...**
- **కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులని గెలిపించాలి...**
- **ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు....**

**మెదక్ (సిద్దిపేట పవర్) ప్రతినిధి**





డబ్బు, మద్యానికి ఆశపడి పల్లెలు ఆగం చేసుకోవద్దని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు కోరారు.
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేయాలని గ్రామ అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని గాందారి పల్లి, జయపురం, అన్నారం, అబ్లపూర్, ఆరెపల్లి, కుర్తివాడ, మిన్ పూర్, రాం తీర్థం, లింగాయి పల్లి, చికోడ్, కొంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మెదక్ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా మూడేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేదని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదన్నారు. కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఇతర గార తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.తెలంగాణ ను సీఎం రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు రూ 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు రూ 500 బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్ ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు అభ్యర్థులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# రేవంత్ రెడ్డి సిద్దిపేట అడుగు పెడితే " హరీష్ " తట్టుకోలేవ్...

- **హరిశ్ కి కాంగ్రెస్ నేత పూజల సవాల్**
- **వచ్చె ఎన్నికల్లో సిద్దిపేట లో బిఆర్ ఎస్ కాళీ**

**సిద్దిపేట పవర్, దుబ్బాక, డిసెంబర్ 08:**




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ది పేట కి వస్తే నువ్వు తట్టుకోలేవ్ అని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ చిన్నకోడూర్ మండలో సిద్దిపేట ఎం ల్ ఏ హరీశ్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దమ్మూంటే సిద్దిపేట కురా అని సవాల్ చేశారు. ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసం వస్తుంది జాగ్రత్త హరీష్ రావు అని క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు..బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మీరు చేసిన అవినీతి అక్రమాలు త్వరలోనే బయట పెట్టి మిమ్మల్ని జైలు కి పంపడం ఖాయం అని అన్నారు... కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేక ప్రజలకు లేనిపోని మాయమాటలు చెపుతూ ప్రభుత్వం పై బురద చల్లే కార్యక్రమంలో ఉన్నారు కానీ ప్రజలు నిన్ను నమ్మే స్థితిలో లేరు అని అన్నారు...చేతిలో అధికారం లేకపోవటం తో మతిస్థిమితం తప్పి మాట్లాడుతున్నారు అన్ని అన్నారు.. తెలంగాణ లో బి ఆర్ ఎస్ కాళీ అయింది... త్వరలో నే సిద్దిపేటలో కూడా కాళీ అవుతుంది గుర్తుపెట్టుకో అని వాక్యాలు చేసారు.మీరు చేసిన అవినితి అక్రమాలను ఆధారాలతో మేనిఫెస్టో రూపంలో త్వరలోనే చూపిస్తాం అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నే రైతులను రాజు చేయాలనే సంకల్పంతో రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో రైతులకు పెద్ద పిట వేశారు అని చెప్పారు.. రైతుల కన్నీళ్లు తుడిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని చెప్పారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రైతులు చాలా మంది ఆత్మహత్యలు చేసుకునారు అని వాపోయారు. పదేళ్ళు లో బి ఆర్ ఎస్ చేసిన దోపిడి మర్చి పోయావ కమిసన్ల కట్టప్ప రాష్ట్ర సమస్యలను పక్కన పెట్టి ప్రజల పన్ను డబ్బును బి ఆర్ ఎస్ పరి జాతీయ విస్తరణ పేరుతో ఖర్చు చేసింది నిజం కాదా?తెలంగాణ రాష్ట్రం లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు.ప్రతి రైతుకు సరైన సమయంలో డబ్బులు వారి ఖాతాలో జమ చేస్తున్నారు అని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గ లో అన్ని గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాటం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్మి.రాష్ట్ర మైనార్టీ నేత కలిమోడీన్, దశ అంజయ్య, మార్క పద్మ, మహిపల్ రెడ్డి ఎర్ర మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, సంతోష, రజిని.తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డులో యువకుడు నామినేషన్ వేసి ప్రచారంలో ముందంజల ప్రచారంలో దూసుకుపోతున్నాడు.







**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి డిసెంబర్ 8**

. సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డి లో 12వ వార్డుకు చెందిన అభ్యర్థి సదానందం( నందు) అనే యువకుడు 12వ వార్డు అభివృద్ధి కోసం నామినేషన్ వేసి బరిలో దిగి ప్రతిరోజు 12వ వార్డులో ప్రచారం చేస్తూ ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ ఆ సమస్యను మొత్తం నేను నెరవేరుస్తాను అంటూ హామీ తీసుకొని అందరి దగ్గర ఆశీర్వాదం తీసుకుంటూ 12వ వార్డు ప్రజల మనసును దోచుకుని వారి కష్టసుఖాల్లో నేను ఉంటాను అని 12వ వార్డు లో నాకు స్టూల్ గుర్తుకు ఓటు వేసి తను గెలిపిస్తే 12వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ 12 వార్డు అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతానని ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని సదానందం రెడ్డి 12వ ప్రజల బాధలు తెలుసుకుంటూ తనను గెలిపిస్తే ఎలాంటి ఇబ్బందులను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.